మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :290 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 21-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం


Ph: 9912580066




# తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర సన్నివేశం

తెలంగాణ రాజకీయాల్లో ఆ ఇద్దరు బద్ధ శత్రువులు. విమర్శలు, ఆరోపణలు, నిందలు, కేసులు ఇలా ఇద్దరి మధ్య ప్రతిరోజు ఏదో ఒక వాదన. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అంత రాజకీయ వైరుధ్యం. తెలుగు రాష్ట్రాల్లో అందరికీ తెలిసిన ఆ ఇద్దరే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కానీ ఆసక్తికరంగా ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికను పంచుకోబోతున్నారు. అది కూడా ఒకే అంశానికి మద్దతు ఇస్తూ%ొ%శుక్రవారం(మార్చి 21) జరగబోయే సౌత్ ఇండియా జేఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు హాజరవుతారు. పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ ఒక జేఏసీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మాజీ మంత్రి కేటీఆర్‌ను కూడా ఆహ్వానించారు. ఈ ఇద్దరు నేతలు శుక్రవారం ఉదయం బయలుదేరి చెన్నై చేరుకుంటారు. అక్కడ జరిగే సౌత్ ఇండియా జేఏసీ సమావేశంలో ఒకే వేదికపై ఇద్దరు కూర్చుంటారు. అదే స్పీచ్‌పై షేక్ అండ్ ఇచ్చుకునే అవకాశం కూడా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై కేటీఆర్, రేవంత్ రెడ్డి గళం విప్పనున్నారు. ఒకే అంశానికి మద్దతిస్తూ ఈ ఇద్దరు నేతలు మాట్లాడుతున్న ఒక వేదిక ఇప్పటివరకు ఇదే మొదటిది. ఇప్పటికే రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తి నెలకొంది. సౌత్ ఇండియా జేఏసీ స్టేజ్‌పై చెన్నైలో ఇద్దరు పలకరించుకుంటారా..? షేక్ అండ్ ఇచ్చుకుంటారా..? ఇద్దరు ప్రసంగాల్లో ఒకరి పేరు ఒకరు తీసుకుంటారా? ఇలా చాలా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి.ఇప్పటివరకు వరకు కూడా ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుల మాటల యుద్ధం జరుగుతోంది. వ్యక్తిగతంగా కూడా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పరిధి దాటి ఆరోపణలు%ొ% కుటుంబాలపై కూడా బురద జల్లడాలు. ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు రాజకీయ శత్రువులు ఒకే వేదికపై షేక్ అండ్ ఇచ్చుకుంటే, నవ్వుతూ పలకరించుకుంటే.. ఆత్మీయంగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు.




రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. అయితే, కాంపోజిట్ కోర్సు లో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుండగా.. సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు.

## తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలు: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్: హైదరాబాద్ వేదికగా 72వ అంతర్జాతీయ మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్నాయి. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు సంబంధించిన అందాల భామలు పాల్గొననున్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ(గురువారం) మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు

2లో

## డిజిటల్ ఆర్థిక సమగ్రతే లక్ష్యంగా గ్రామ్‌పే..

గ్రామీణ ప్రాంతాల్లో 65%కు పైగా జనాభా నివసిస్తున్న నేపథ్యంలో, ఆర్థిక సేవలు, డిజిటల్ వాణిజ్యం ఇంకా సరైన స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రామ్‌పే ఈ సమస్యను పరిష్కరించేందుకు రక్షితమైన, వేగవంతమైన, బ్యాంకింగ్ ప్రమాణాలకు అనుగుణమైన డిజిటల్ చెల్లింపులను అందిస్తోంది. చిన్న వ్యాపారులు, రైతులు, స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు డిజిటల్ వాణిజ్యంలో పాల్గొనేలా చేయడం, నగదు పై ఆధారాన్ని తగ్గించడం, ఆర్థిక భద్రత పెంచడం ఈ ప్లాట్‌ఫామ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించేందుకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 'గ్రామ్‌పే భారతదేశ డిజిటల్, ఆర్థిక సమగ్రత లక్ష్యానికి దారితీసే విప్లవాత్మక ఆవిష్కరణ. డిజిటల్ చెల్లింపులు, గ్రామీణ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ కావడం మాత్రమే కాకుండా, అవి వారికి హక్కుగా మారతాయి' అని ఆయన అన్నారు.గ్రామ్‌పే వ్యవస్థలో గ్రామ స్థాయి వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తారు. వీరు తమ గ్రామాల్లో స్థానిక వ్యాపారులను డిజిటల్ చెల్లింపులకు అనుసంధానించడంతో పాటు, ప్రజలకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తారు. %ు=% కోడ్లు, యూపీఐ చెల్లింపులు, మొబైల్-ఆధారిత ఆర్థిక పరిష్కారాలను అందించడంలో వీరు సహకరించనున్నారు. రైతులు, చిన్న వ్యాపారులు, కళాకారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌కు తీసుకెళ్లే అవకాశం ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా

2లో






## కేసు నమోదు.

హైదరాబాద్, మార్చి 20: బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. టాలీవుడ్ సహా బాలీవుడ్ నటీనటుల వరకు అందరిపైనా చర్యలు తీసుకుంటున్నారు పోలీసులు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలువురు బాలీవుడ్ నటులపై కేసులు నమోదు చేశారు. టాలీవుడ్‌కు సంబంధించి నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌త పాటు మరికొందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

## కేంద్ర పెద్దలతో తెలంగాణ బీజేపీ నేతల సమావేశం..




ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని విజయాలు అందుకున్న బీజేపీ రాష్ట్ర నేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను కలుసుకున్నారు. ముందుగా నడ్డాతో అరగంట పాటు తెలంగాణ బీజేపీ నేతలు సమావేశమయ్యారు. తెలంగాణలో మంచి ఫలితాలు సాధించిన నేతలను నడ్డా అభినందించారు. ఇలాగే కష్టపడితే తెలంగాణలో అధికారం సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంట్ భవనంలో అమిత్‌షాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, నాయకులు కలిశారు ఇటీవల తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరపున విజయం సాధించిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిని అమిత్ షా అభినందించారు. స్థానిక ఎన్నికల్లో విజయం కోసం పాటించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన సర్వే గురించి కూడా అమిత్ షా మాట్లాడారు. మనం బీసీ

2లో

## మావోలకు గట్టి ఎదురుదెబ్బ... 22 మంది మృతి

ఛత్తీస్‌గఢ్, మార్చి 20: మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో

2లో

## డిజిటల్ ఆర్థిక సమగ్రతే లక్ష్యంగా గ్రామ్‌పే..

పొందనున్నారు.వియోనా ఫిన్‌టెక్ సంస్థ చైర్మన్ రవీంద్రనాథ్ యర్లగడ్డ, ఈ కార్యక్రమం గ్రామీణ మరియు పట్టణ భారతదేశాల మధ్య ఉన్న ఆర్థిక అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నదని పేర్కొన్నారు. "వియోనా ఫిన్‌టెక్‌లో, మేము ఆర్థిక అంతరాన్ని తొలగించేందుకు నూతన పరిష్కారాలను అందిస్తున్నాం. గ్రామ్‌పే ఒక సాధారణ చెల్లింపు ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు %–% ఇది నిజమైన ఆర్థిక సమగ్రత వైపు సాగుతున్న ఉద్యమం. డిజిటల్ లావాదేవీలను అందరికీ అందుబాటులోకి తేవడం మాకు గౌరవంగా భావిస్తున్నాం," అని ఆయన అన్నారు.భారతదేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు పురోగమిస్తున్న వేళ, గ్రామీణ వాణిజ్యాన్ని ఆర్థిక వ్యవస్థను డిజిటల్ పరిష్కారాలతో అనుసంధానించడంలో గ్రామ్‌పే కీలక పాత్ర పోషించనుంది. ఫాస్ట్ సెటిల్‌మెంట్స్, బ్యాంకింగ్ అనుసంధానం, డిజిటల్ వాణిజ్యాన్ని సమర్థవంతంగా ప్రోత్సహించే విధంగా ఈ ప్లాట్‌ఫామ్ రూపుదిద్దుకుంది. డిజిటల్ అవగాహన పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, గ్రామ్‌పే లాంటి పరిష్కారాలు గ్రామీణ వాణిజ్యానికి విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఆర్థిక సేవలకు లభించడాన్ని మరింత సరళతరం చేయడం, రక్షితమైన చెల్లింపులను ప్రోత్సహించడం, డిజిటల్ విద్యను పెంపొందించడం ద్వారా, ఈ ప్లాట్‌ఫామ్ లక్షలాది మందికి ప్రయోజనం కలిగించనుంది. గ్రామ్‌పే ప్రస్తుతం అందుబాటులో ఉంది, గ్రామీణ వ్యాపారులు, వినియోగదారులు, చిన్న వ్యాపారులు ఈ డిజిటల్ విప్లవంలో భాగస్వాములు కావచ్చు.

## కేంద్ర పెద్దలతో తెలంగాణ బీజేపీ నేతల సమావేశం..

రిజర్వేషన్ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాలని టీ–బీజేపీ నేతలకు అమిత్ షా సూచించారు. కష్టపడి పని చేసి రాబోయే ఎన్నికల్లో అధికారం సాధించాలని సూచించారు.

వరుస విజయాలు సాధిస్తుండడంతో బీజేపీ కేడర్ పూర్తి జోష్‌లో ఉంది. ఇదే స్ఫూర్తితో పని చేస్తే తెలంగాణలో అధికారం కూడా సొంతమవుతుందనే భావనతో కేడర్ ఉత్సాహంగా పని చేస్తోంది. ఈ ఉత్సాహానికి తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మరింత జోష్‌ను ఇచ్చాయి. కరీంనగర్‌లో వచ్చిన ఫలితాలతో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇదే వ్యూహంతో వెళ్లాలని బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల్లో పనిచేసేలా బీజేపీ హై కమాండ్ దిగువ స్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ పోటీ చేయాలని బీజేపీ హై కమాండ్ భావిస్తోంది. ఈ మేరకు దిగువ స్థాయి నేతలతో అగ్ర నాయకులు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## వల్మీడి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవ పోస్టర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (నమస్తే హైదరాబాద్): పాలకుర్తి మండలంలోని వాల్మీడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తగిన ఏర్పాట్లను సమీక్షించేందుకు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణం ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ మహోత్సవాన్ని ఎంతగానో ప్రత్యేకంగా నిర్వహించాలి అని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయం పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. తాగునీరు, పారిశుధ్యం, శిబిరాలు, వాలంటర్లను అందుబాటులో ఉంచాలి అని సూచించారు.

ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పోలీసు శాఖ మరింత విజిలెంట్‌గా ఉండాలి అని తెలిపారు. విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, ఆలయ ప్రాంగణాన్ని అందంగా విద్యుద్దీపాలతో అలంకరించాలి" అని ఆదేశించారు.

ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆలయ అధికారులు, అర్చకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, భక్తులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎమ్మెల్యే గారు అందరి సూచనలు స్వీకరించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలు: మంత్రి జూపల్లి కృష్ణారావు

మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు.తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇది మంచి అవకాశమని మంత్రి జూపల్లి కృష్ణారావు అభివర్ణించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు.

## మావోలకు గట్టి ఎదురుదెబ్బ... 22 మంది మృతి

ఈరోజు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రౌహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్- రానా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండపై కేసులు నమోదు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన నటులు యూట్యూబర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ యాంకర్ శ్యామల మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశామని మియాపూర్ పోలీసులు వెల్లడించారు. మియాపూర్ ప్రగతి ఎన్ క్లేవ్‌లో నివాసం ఉంటున్న ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన వారిపై 318 (4) బీఎన్ఎస్,3,3(ఎ),4 టీఎస్‌జీఎ,66డి ఐటీఏ చట్టం –2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు సమాచారం. నటులు, యూట్యూబర్స్ కు ఫాలోవర్స్ అధికంగా ఉండడంతో పైసలకు ఆశపడి యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని నెటిజన్లు మండిపడుతున్నారు. గతంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన యూట్యూబర్లు, నటులు ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టెస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, బండారు షేషయాని సుప్రిత, అజయ్, సన్నీ, సుధీర్‌లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## ఎంపీ ఈటల రాజేందర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బిజెపి నాయకుడు, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్‌కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన పుట్టిన రోజు కావడంతో రవికుమార్ యాదవ్ శామీర్పేట్ లోని ఆయన నివాసానికి శేరిలింగంపల్లి బిజెపి శ్రేణులతో కలిసి ఈటలను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.ఆయన నాయకత్వం మనందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలో అనేక బాధ్యతలు స్వీకరించి అంచలంచలుగా ఎదగాలని కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి, యాదవ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, గణేష్



ముదిరాజ్, రాయల్, సత్యనారాయణ, శివరాజ్, విజేందర్, పట్టాభిరామ్, ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

## గంగారం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : గంగారం పెద్ద చెరువు కబ్జాలపై పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేసిన ఆరోపణలపై గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్.. రెవెన్యూ, జిహెచ్ఎంసి, ఇరిగేషన్ విభాగాల అధికారులతో కలిసి చెరువును సందర్శించారు. చెరువులో మట్టిని నింపుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా చెరువులో మట్టినింపుతూ.. ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.కబ్జాదారులు ముందుగా మట్టిని నింపి అటుపై ఆక్రమణలతో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. చెరువుల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెరువు కబ్జాలపై చేసిన ఆరోపణల నేపథ్యంలో పరిశీలిస్తున్నట్లు ఆయన అన్నారు. చెరువులోని కబ్జాలపై పూర్తి వివరాలు తెలుసుకుని, తొలగించి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. హైడ్రా కమిషనర్ తోపాటు చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంట పొలాలకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి

## బోనస్ అని బోగస్ మాటలు చెప్తిరి
## రేవంత్ రెడ్డి ఒక బ్రోకర్
## రైతులపై చిత్తశుద్ధి లేని రేవంత్ రెడ్డి పదవి లో ఉండడం సిగ్గు చేటు
## రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది
## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్అయిపోయింది
## రాష్ట్రంలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో భారీ ఎత్తున రైతులతో రైతు నిరసన దీక్ష చేపట్టారు ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు ముందు పంట నష్టం చూసి ఎంత మేర నష్టం జరిగిందో అంచనా వేయవలసిందిగా వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,

కామరెడ్డి గూడెం లో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..

ఈ ప్రభుత్వం ఒక ఫైల్యూర్ ప్రభుత్వం అని

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి అవే గారడీ మాటలతో కాలం వెళ్ళదిస్తుందనీ ఎద్దేవా చేశారు.ఇప్పటికి రాష్ట్రంలో 454 మంది రైతులు చనిపోయారు.

టిడిపి హయం లో దేవాదుల పనులు ప్రారంబిస్తే 10 ఏండ్లు ఆ పనులను పండబెట్టింది కాంగ్రెస్ కాదా?మళ్ళీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో దేవాదుల పూర్తి చేసాం 15 నెలలు గడిచిన మంజూరు అయిన పనులు ఎందుకు ముందుకు సాగడం లేదు?కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపింది మీరు కాదా?మోటర్లకు బిల్లులు ఎందుకు చేల్లిస్తలేరు?మేము చేసిన పనులు 15 నెలలుగా పెండింగ్ లో పెట్టింది మీరు కాదా? యశ్వంతపూర్ వాగు ,బయ్యన్న వాగు , ఆకేరు వాగు ఎందుకు ఎండింది?మీరు కొత్తగా ఏ ప్రాజెక్టులు కట్టకున్న పరవాలేదు కాని ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి రైతన్నలకు సాగు నీరు ఇవ్వండనీ అన్నారు.

దేవాదుల ప్రాజెక్టు

ఫేజ్ 1 ద్వారా 5.18 టిఎంసి, ఫేజ్ 2 ద్వారా 7.25టిఎంసి,ఫేజ్3ద్వారా25.75టీఎంసీల నీటిని ఏడాది పొడవునా పంపింగ్ చేసేలా నిర్మిస్తే

కనీసం ఆ నీటిని ఎలా వాడుకోవాలో తెలియని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా వరంగల్, హనంకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సిద్ధిపేట ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 లక్షల 57 వేల ఎకరాలకు 2 పంటలకు సాగు నీరు ఇచ్చేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేస్తే మీ పాలనలో

కాలువలో తుమ్మలు మొలిచే పరిస్థితి వచ్చింది దేవాదుల మూడవ దశ కింద 14 వందల 94 కోట్లతో రామప్ప చెరువు నుండి ఉనికిచెర్ల కు టన్నెల్, దేవన్నపేట వద్ద పంప్ హౌస్ పనులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేస్తే అది మేమే పూర్తి చేసాం అనడానికి సిగ్గనిపిస్తలేదా? అని మండిపడ్డారు

దేవన్నపేట పంప్ హౌస్ వద్ద ఉన్న భారీ సామర్థ్యం గల మోటార్లు ఎలా పని చేస్తాయో కూడా తెలియనీ ఈ మంత్రులు గాలి మోటర్ ఏసుకొని పోయ్ మరీ ఆన్ చెయ్యబోతే అది కూడా ఆన్ కూడా కాలేదు.

ఈ మోటార్లు ఆన్ చేయడానికి సాంకేతికంగా నిపుణులు ఆస్ట్రియ నుండి రావలిసిందిగా ఉండగా హడావిడిగా వెళ్లి మాన్యువల్ గా ఆన్ చెయ్యబోతే అధికారులు మాన్యువల్ గా ఆన్ చేస్తే పంపింగ్ వ్యవస్థ దెబ్బ తింటుంది అని చెబితే వెనుదిరిగింది మీరు కాదా ?ప్రజాధనాన్ని వృధాచేస్తూ ,కాలయాపన చేస్తుంది మీరు కాదా?

రైతుల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టి సంవత్సరానికి 2 సార్లు ఇస్తే మూడో పంటకి ఎందుకు ఇయ్యారు అన్నవాళ్ళు ఎటు పోయారు ఇప్పుడు, కనీసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిందికూడాఇవ్వడానికిశాతనైతలేదు.రైతు చనిపోతే వారి కుటుంబం ఆగం కాకూడదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు భీమ పెడితే15 నెలల మీ పాలనలో చనిపోయిన రైతుల కుటుంబాలను ఆగం చేసింది మీరు కాదా?

పండిన ప్రతీ పంటకి బోనస్ అన్నారుగా ఎంతమందికి ఇచ్చారు బోనస్ బోగస్ మాటలు చేపితిరి బోనస్ ఎగ్గోడితిరి రైతు రుణ మాఫీ అన్నారు ఏ ఒక్క ఊరిలో నైన పూర్తిగా రుణ మాఫీ అయినదా?రైతుల భూములు గుంజుకునే ప్రయత్నం చెస్తే కోర్టు మొట్టికాయలు వెనుతిరిగింది మీరు కాదా? ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అంటున్నరు కదా నీటి సమస్య ,కరెంట్ సమస్య ఉంది అని మీకు వినపడతలేవా ?

గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలువలు సరిగ్గా లేకున్నారిజర్వాయర్లు ,చెరువులు నింపి ఎండాకాలం సైతం మత్తడి పోసేలా నీళ్ళు ఇస్తే ఇప్పుడు ఆ నీళ్ళు ఎటుపోయాయ్?

300 వందల కోట్లతో పాలకుర్తి రిజర్వాయర్, కాలువ మరమ్మత్తులకు పనులు ప్రారంభిస్తే ఆపింది మీరు కాదా?

మీ వల్ల భూగర్భ జలాలు సైతం పడిపోతున్నాయనీ

ఇప్పటికైనా కళ్ళు తెరవండి రైతులను ఆగం చెయ్యకండనీరైతులకోసం, నీళ్ల కోసం ఎంతవరకైనా వెళ్తానని అన్నారు

రైతులకు సాగు నీరు అందించి , ఎండిన ప్రతీ పంటకి నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లక్ష్మాపురంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 20) మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేయబడుతుందని,ఇల్లు లేని ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. ప్రతి పేదింటి బిడ్డకు సొంత ఇల్లు కళ నెరవేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంను తీసుకు వచ్చిందని అందులో భాగంగా లక్ష్మాపురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని,ఊర్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్సీలకు ఆరు లక్షల రూపాయలు, బీసీలకు ఓసీలకు ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియచేశారు .ఇప్పటికే 1400 కోట్ల ప్రాజెక్టులు తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకువచ్చానని అన్నారు.ముప్పై ఏళ్ల పోరాటం చేసిన ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఘనత, అలాగే బీసీ కుల గణన చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని అన్నారు. అదేవిధంగా కాశి తండ నుండి గుండెపురి వరకు రోడ్డు వేయిస్తానని అన్నారు.అలాగే గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యను గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించగా మిషన్ భగీరథ ఏఈ చందనతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మాజి జడ్పిటిసి కడియం పరమేశ్వర్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న,లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గెండల ఉపేందర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అన్ని గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, లక్ష్మాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ మంజుల, ఎంపీడీవో కే.మారయ్య,ఏవో కృష్ణకాంత్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన,పంచాయతీ సెక్రటరీ బి గోపి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,లక్ష్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు



ఘట్కేసర్ మార్చ్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు, ఈ పథకం ద్వారా రూపాయిలు 1 లక్ష నుండి 3 లక్షల వరకు రుణాలు అందిస్తుందని, 60 శాతం నుండి 80 శాతం వరకు రాయితీ ఉంటుందని, ఈ పథకం చివరి తేదీ 5 ఏప్రిల్ 2025, కావున ఘట్కేసర్ మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 20: తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలం నర్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్ పై ప్రత్యర్థులు గొడ్డళ్ల తో దాడి చేసిన ఘటనలో తీవ్ర గాయాల పాలై సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ దాసరి శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్ లో ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన..... ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీకి ఆర్టీసీ నూతన బస్సులను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ అగకూడదని, పేద ,మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు, చిరు వ్యాపారస్థులు నిత్యం ప్రయాణం చేస్తారు అని , ఈ బసు సర్వీస్ లతో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమ్మాని శేఖర్ రావుకు మంత్రి కొండా సురేఖ సన్మానం

## అధిక మోతాదులో మామిడి సాగు చేయడం అభినందనీయం

నమస్తే హైదరాబాద్ : :ప్రముఖ న్యాయవాది,రైతు నిమ్మాని శేఖర్ రావును రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సన్మానించారు.గురువారం వరంగల్ నగరంలోని ముసలమ్మ కుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. తొలుత అధికారులు మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ డాక్టర్ సత్య శారద లకు ఘన స్వాగతం పలికారు.మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు లకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేసి మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారదా మార్కెట్ ను ప్రారంభించారు.తదనంతరం రైతుల దగ్గరి నుంచి తీసుకొని వచ్చిన మామిడి పండ్లను వ్యాపారస్తులు కొనుగోలును ప్రారంభించారు.మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మాని శేఖర్ రావును శాలువాతో మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ సత్య శారదా లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నమస్తే హైదరాబాద్ : :ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 5 చెక్కులు సుమారు 2లక్షల 50 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. గురువారం నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.దీనిపై అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, చల్లా సుమంత్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత



నమస్తే హైదరాబాద్ : :ఇటీవల అనారోగ్యం కారణంగా నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతను అందించి ఔదార్యం చాటుకున్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచింది.రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించిన 50 కిలోల బియ్యం,వంట నూనె ల ను సహాయంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,బిఆర్ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య,తోట నర్సింగం, కొమ్ము రాజు,సోమునారీ,యాదగిరి,యోగానంద్, వెంకన్న,సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

## బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు

## టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు




నమస్తే హైదరాబాద్ : :సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు అన్నారు.టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు గురువారం వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాల్ లో న్యాయవాదులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్సరే లాంటిదని,సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి,అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు వరంగల్,హనుమకొండ జిల్లా న్యాయవాదులు గురువారం కోర్టులోని అంబేద్కర్ హాల్ లో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్,కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్,కందుకూరి రజనీకాంత్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు,పులి సత్యనారాయణ,ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు మాట్లాడారు.దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,బీసీ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బీసీ జనగణన చేయకపోవడం దుర్మార్గమని,అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీల కోసం ఏబీసీ వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్,మాజీ ఎంపీ మధుయాష్కీ,ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బీసీలు ఆగిపోరాదని రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బీసీ రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమంలాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గునిగంటి శ్రీనివాస్,దయాన్ శ్రీనివాస్,కొక్కొండ రమేష్,సిద్దునాయక్,చిర్ర రాజు,రమేష్ నాయక్, సురేష్,ఎగ్గడి సుందర్ రామ్,పల్లె ప్రశాంత్,శ్రీలత, ప్రియాంక,తులసిగారి రాజబాపు,అమృత రావు, దండు మోహన్,హరీష్,చింత నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ నాయకుడు పూర్ణ చందర్ కుటుంబానికి అండగా ఉంటాం

## యువజన కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు

## యువజన కాంగ్రెస్ నాయకునికి కేఆర్ దిలీప్ రాజ్ ఆర్థిక సహాయం




**నమస్తే హైదరాబాద్ :** యువజన కాంగ్రెస్ నాయకుడు పూర్ణ చందర్ కుటుంబానికి అండగా ఉంటామని యువజన కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు భరోసా ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న యువజన కాంగ్రెస్ నాయకుడు అంబాల పూర్ణచందర్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ యూత్ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఇటీవల పూర్ణచందర్ కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ పూర్ణచందర్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లారు.ఇచ్చిన మాట ప్రకారం యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్.రుద్రారపు అనిల్.రేమిడి నితిన్.మంద రాజు తదితరుల ద్వారా ఐదు వేల రూపాయలు పూర్ణచందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.వైద్య పరంగా పూర్ణ చందర్ కు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

## వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ వెంకటయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ

## వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిన బడ్జెట్



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రూపొందించారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ 2025-26రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని,తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, స్కూలు, విశ్వవి ద్యాలయాలు, రైతన్నలకు, ఇటు విద్యుత్తు,నీటిపారుదల శాఖ, వైద్యం,పౌరసరఫరా, రోడ్లు భవనాలు,ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చింది ఆమోదయోగ్యంగా ఉన్నదని అన్నారు.బడ్జెట్ పై బిఆర్ఎస్,బీజేపీ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ ప్రజలు వారి మాటలను పట్టించుకోరని తెలిపారు.

# పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

## వాస్తవానికి దగ్గరగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

## బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్దపీట

## ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్ లో 53వేల కోట్లు కేటాయింపు

## వచ్చే వర్షాకాలంలోగ మండలంలోని ప్రతి ఎకరానికి సాగునీరు

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**నమస్తే హైదరాబాద్ :** :ప్రతి గ్రామంలో అభివృద్ధి,ప్రతి ఇంటికి సంక్షేమమే ద్యేయంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 39మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 4వేల 524రూపాయల విలువ గల చెక్కులను అలాగే 43మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 55వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 56లక్షల 60వేల 24 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ఆడ పిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఆర్థిక పడకుండా వారికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందని తెలిపారు.ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 4వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 53వేల కోట్లను కేటాయించిందని తెలిపారు.అయినా కొంతమంది ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని అంటున్నారు. వాళ్ళను చుస్తే నవ్వాలో,జాలి పడాలో అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు.ఏడాది లోగా దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లోగా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతి గ్రామానికి,ప్రతి ఎకరానికి సాగునీరు అందించే బాధ్యత తనదని స్పష్టం చేశారు.16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు,రైతులకు,యువతకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

## నిత్యావసర సరుకులు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

**నమస్తే హైదరాబాద్ :** :బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఉంటుందని ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిరికత్తుల కొమురయ్య తండ్రి గిరికత్తుల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా 50 కిలోల బియ్యం,వంట నూనె అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,పార్టీ ముఖ్య నాయకులు పులి సోమయ్య,నేరెళ్ల రాములు, పూస కుమార్,పులి అంజయ్య,ఎండీ షేరజ్ పాషా, కొమ్ము కుమార్,పుల్ల శ్రీను,పూస రాజేష్,కాసారం రామ్ రెడ్డి,బట్టు వీరు,గోలి సంపత్,జీయముల, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**నమస్తే హైదరాబాద్ :** :నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో గురువారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇబ్రహీంపూర్ లోని మృతుడి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ,గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.





# దొంగే దొంగా అన్న చందంగా కేటీఆర్,హరీష్ రావు ల విమర్శలు

## తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** :గత పది సంవత్సరాల బిఆర్ఎస్ కేసీఆర్ పరిపాలనలో రైతులకు పంట నష్టపరిహారం కానీ,ధాన్యం కొనుగోలు కేంద్రాలు,అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగినా ఏనాడూ స్పందించని కేటీఆర్,హరీష్ రావులు దానిపై నేడు మొసలి కన్నీరు కారుస్తూ దొంగే దొంగా దొంగా అన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి విమర్శించారు. గురువారం చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చారని, నాటి ప్రభుత్వం మీది కాదా..? ఎందరు ఆత్మహత్యలు చేసుకున్నారో కూడా రికార్డు కూడా లేకుండా చేసిన పాపం మీది కాదా? అని ప్రశ్నించారు.కనీసం పంట నష్టపరిహారం ఇచ్చిన ఘటనలు మీ పాలనలో ఉన్నాయా? ఒకసారి చూసుకోవాలని హితవు పలికారు.రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న మీ డ్రామాలను రైతులు అర్థం చేసుకున్నారు కనుకనే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా ఇచ్చిన సంగతి మరవవద్దని ఎద్దేవా చేసారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్ట్ కింద పంటలు చేతికందే వరకు సాగునీటిని అందించేందుకు, ఇపుడు వేసిన పంటలను నష్టపోకుండా ఎన్ని ఇబ్బందులు ఉన్న దేవాదుల నీళ్లు అందించేందుకు రాష్ట్ర సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి దేవన్నపేట పంప్ హౌస్ లో ఉన్న 800 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసే పంప్ ను స్విచ్చాన్ ఆన్ చేస్తే బిఆర్ఎస్ నేతలకు కండ్లు మండుతున్నాయని,ఓర్చుకోలేకపోతూ పస లేని విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. జనగామ, స్టేషన్ ఘనపూర్,పాలకుర్తి నియోజకవర్గాలలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ చూపిస్తే రైతుల్లో ప్రభుత్వంకు మంచి పేరు వస్తుంటే అక్కసుతో నీతి మాలిన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.రైతు ప్రభుత్వం అయిన ఇందిరమ్మ రాజ్యం పై మాట్లాడే నైతిక అర్హత కేటిఆర్,హరీష్ రావులకు లేదన్నారు.

# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** :కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.

గురువారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని,అలాగే టిఆర్ఎస్,బీజేపీ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు పరకాల నియోజకవర్గం యువత తరపున ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉపాధి,ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని,అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల రూపంలో పథకాలను అందజేస్తున్నామని,రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు.రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు.60 నుంచి 80 శాతం వరకు రాయితీతో, ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని,జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ,ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామన్నారు.ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని,అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నమస్తే హైదరాబాద్ :** :ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21 న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో,అదే రోజున పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో,మార్చి 23 న ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో భాగంగా 1,50,000 యూనిట్ల బ్లడ్ సేకరించడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్,వివిధ స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు,ఎన్.ఎస్.ఎస్,ఎన్.సి.సి వాలంటరీల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. 18 – 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ,పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105,కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108,బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438,అలువాల పృథ్వి 7993997791,ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136,మునిగాల రాంప్రసాద్ 9959966257,ఎస్కె ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510,మోడం రాజశేఖర్ 9000363432,మండల భూపాల్ 9955004419,అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలు తగ్గించి ఎరువులతో పండ్ల పంటలు పండించాలి

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**నమస్తే హైదరాబాద్ :** రసాయనాలు తగ్గించి రైతులు ఎరువులతో పండ్ల పంటలను పండించాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.గురువారం వరంగల్ నగరంలోని ముసలమ్మ కుంటలో మామిడి పండ్ల మార్కెటును మంత్రి కొండా సురేఖ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణం కోసం కావలసిన నిధులను విడుదల చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.అన్నదాతలు లాభాలతో పాటు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండ్ల పంటలను పండించాలని కోరారు.మార్కెట్ నిర్మాణం కొరకు ఖచ్చితమైన ప్రాంతాన్ని ఎంచుకొని అడ్డదిడ్డంగా కాకుండా ఒక మంచి ప్రణాళికతో ఒక్కొక్కటిగా నిర్మించుకుంటూ పోతే బాగుంటుందని సూచించారు.





# ప్రజా రంజక బడ్జెట్

## టీపీసీసీ కల్లుగీత విభాగం సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ :** :ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా రంజక బడ్జెట్ రూపొందించారని టీపీసీసీ కల్లుగీత విభాగం సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ప్రశంసించారు. అన్ని కులాల సంక్షేమమే పరమావధిగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు.రైతన్నలు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్ కేటాయింపులు హర్షించదగ్గ విషయం అన్నారు.సబ్బండ వర్గాలకు అనుకూలంగా ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్గ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



# నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి పైనే

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





నమస్తే హైదరాబాద్ : :నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 32మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 32లక్షల 03వేల 712రూపాయల విలువ గల చెక్కులను అలాగే 40మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 16లక్షల 74వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 48లక్షల 78వేల 212రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 4వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు.ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి,ప్రతి ఎకరానికి సాగునీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు,మహిళలకు, రైతులకు,యువతకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు,లబ్ధిదారులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు.చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిల్పూర్ మండలానికి సంబందించిన 49మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 49లక్షల 5వేల 684రూపాయల విలువ గల చెక్కులను అలాగే 49మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 33వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 98మంది లబ్ధిదారులకు 66లక్షల 39వేల 184రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు.3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను





కేటాయించిందని తెలిపారు.నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు.ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి,ప్రతి ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు,మహిళలకు, రైతులకు, యువతకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు,లబ్ధిదారులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం


నమస్తే హైదరాబాద్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వర్ధన్నపేటలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని స్వయంభూ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గత కొన్ని దశబ్దాలపాటు భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారమై పలువురు భక్తుల ఇలవేల్పుగా కొలువైన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు భారీగా చేరుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. గోవిందా గోవిందా నామస్మరణతో ఆలయం ప్రాంగణం మార్మోగింది.అనంతరం ఆదర్శ రైతు అనిమిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు శేషం సంపత్ కుమారాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణలో ముఖ్య పాత్ర పోషించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

## కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి బిల్లు పాస్ చేయించడంలో ముఖ్య సలహాలు, సూచనలు అందించిన సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి రాష్ట్రంలోని ఎస్సీలందరి పక్షాన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి విశ్రాంతి లేకుండా రాష్ట్రంలోని బహుజనల అభివృద్ధికై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటలో వేం నరేందర్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారన్నారు.రాష్ట్రంలోని అన్ని కులాలను వర్గాలను అభివృద్ధి చేయుటలో ప్రతిరోజు శక్తివంచన లేకుండా నిత్యం ప్రజలతో మమేకమై సామాన్య ప్రజలను కలుస్తూ వారి కష్టాలను తీరుస్తూ రాష్ట్ర ప్రజలందరికీ ఒక కుటుంబ సభ్యుడి లాగా ఉంటున్న వేం నరేందర్ రెడ్డికి కు రాష్ట్ర ప్రజలంరం రుణపడి ఉంటామని డాక్టర్ రామకృష్ణ తెలిపారు.



# వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్

## కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్



నమస్తే హైదరాబాద్ : :రాష్ట్ర బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని అయితే గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ విలేఖర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చిన బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు,నిరుద్యోగులకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు,స్కూలు ,విశ్వవిద్యాలయాలు, రైతన్నలకు,ఇటు విద్యుత్తు,నీటిపారుదల శాఖ, వైద్యం, పౌరసరఫరా,రోడ్లు భవనాలు,ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిందని, ఆమోదయోగ్యంగా ఉన్నదని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి



నమస్తే హైదరాబాద్ : :పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. గురువారం పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో ( ఎమ్మార్సి) కార్యాలయంలో చీఫ్ సూపరిండెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం పర్వతగిరి మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు,ఆదర్శ పాఠశాలలో 179 మంది విద్యార్థులు,సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.పర్వతగిరి ఉన్నత పాఠశాల సెంటర్ లో చీఫ్ సూపరిండెంట్ గా పాక రమేష్ బాబు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పి. కుమారస్వామి,ఆదర్శ పాఠశాలలో చీఫ్ సూపర్డెంట్ గా ఎస్.హేమమాలిని,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఏ. కిషన్ రావు,సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో చీఫ్ సూపరిండెంట్ గా డి రవికుమార్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వి వెంకటనారాయణ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు,ఆదర్శ పాఠశాలలో 12 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.

## శ్రీ కంఠమమహేశ్వర స్వామి సురమాంబ నూతన దేవాలయ ప్రారంభోత్సవంలో అరూరి




నమస్తే హైదరాబాద్ : శ్రీ కంఠమ మహేశ్వర స్వామి సురమాంబ నూతన దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు.పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే,బీజేపీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంఠమ మహేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పదవ తరగతి

### పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్,అభినందనలు

### రేపటి తరానికి ప్రపంచాన్ని శాశించడానికి మెదటి గుర్తింపు ఈ పదవ తరగతి పట్టా

నమస్తే హైదరాబాద్ : :విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత అని డాక్టర్ రజిని రుద్రమ అన్నారు.2024-2025 పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు క్రాంతిజ్యోతి గ్రూప్స్ సీఈఓ డాక్టర్ రజిని రుద్రమ ఆల్ ది బెస్ట్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మీరు సంవత్సరం మొత్తం కష్టపడి చదివిన సబ్జెక్టులు ఇష్టంతో పరీక్షలలో రాసి అందరు మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటు అలాగే పదవ తరగతి మీ బంగారు భవిష్యత్తుకి ఇది పునాదిలాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు,మన ఉమ్మడి వరంగల్ జిల్లాకు,మీరు చదివిన పాఠశాలకు,మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.



## కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదు...దొంగల పాలన

### రైతు బంధు లేదు.. రైతు భీమా లేదు -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




నమస్తే హైదరాబాద్ : :ఇది ప్రజా పాలన కాదని... అంతా దొంగల పాలన అయిందని బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు.ఎండిన పంట పొలాలకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని.. రైతు బంధు లేదు,రైతు బీమా లేదు.. రైతులకు 24 గంటల కరెంట్ లేదని విమర్శించారు.గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎండిన పంట పొలాలకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇది ప్రజా పాలన కాదని... అంతా దొంగల పాలన అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతోందని.. ధర్నా వద్దు మూడు రోజులలో నీళ్లు ఇస్తామని అధికారులు ఫోన్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు పంట నష్టపరిహారం కింద పది వేలు ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ అని అన్నారు. పంటలు ఎండిపోయిన తరవాత నీళ్లు ఇచ్చి ఎం లాభమని అన్నారు. రైతు కండ్లలో నీళ్ళు తప్ప ఆనందం లేదని, రైతులకు వెంటనే ఇరవై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు మరొక్కసారి డిమాండ్ చేశారు.కాగా పార్టీ మారాలని ఎవరు ఒత్తిడి చేసినా మారేది లేదని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. తాను పోలీసులతో బెదిరించి ఇల్లు రాయించుకున్నానని శరణ్ చౌదరి అనే వ్యక్తి చేసిన ఆరోపణలకు వివరణ ఇచ్చారు. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నాయని అన్నారు.తనపై కేసులు పెట్టాలని అనేక మంది ప్రయత్నాలు చేశారని తెలిపారు. శరణ్ చౌదరి అనే వ్యక్తి తనపై ఆరోపణలు చేసినట్లు మీడియాలో చూశానని, తన విచారణలో అతడు బీజేపీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. భూముల దందాలు, మోసాలు చేస్తున్నాడని అతడిని బీజేపీ తొలగించిందని చెప్పారు. ఎన్నారైలను కూడా కోట్ల రూపాయాలు మోసం చేసినట్లు తెలిసిందని అన్నారు. అతనితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

## దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తా

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి









నమస్తే హైదరాబాద్ : :దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టియుఎఫ్ఐడిసి,మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ను పరిశీలించారు.దామెర చెరువు ప్రాంతాన్ని అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం స్వయానా బైక్ నడుపుతూ దామెర చెరువు కట్ట, తదితర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామెర చెరువు ప్రాంతాన్ని మినీ ట్యాంక్ బండగా త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.మినీ ట్యాంక్ బండ్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు.దామెర బండ్ ప్రాంగణంలో గ్రీనరీ, ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్,సైకిల్ ట్రాక్,ఏర్పాటు చేస్తామని అన్నారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,స్పోర్ట్స్,సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను అమలు చేయబోతున్నాం అన్నారు.నియోజకవర్గంలోని యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని,ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.కన్సల్టెన్సీ ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి డిపిఆర్ ను తయారు చేశామని,దానికి అనుగుణంగా పనులను చేపడుతున్నామని అన్నారు.వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతాన్ని స్పోర్ట్స్ స్టేడియంలా మార్చుతామని అన్నారు.దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులకు తెలియజేశారు.ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం,ఫుట్ బాల్,స్విమ్మింగ్ పూల్,తదితర వాటిని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

### రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

### పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ



నమస్తే హైదరాబాద్ : :వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్,హనుమకొండజిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్,అధికారులు మంత్రికి వివరించారు.ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని,సోమవారం నుండి విద్యుత్ లైట్లను,తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు.అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.చెరువు పూడికతీత పనులు,అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు.అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,కుడా పీవో అజిత్ రెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..